ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

# ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

శనివారం 05, ఆగస్టు 2023

## ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్



**ఇయాల్టీ న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 5:** గ్రేటర్ ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా బాగ్ అంబర్ పేట డివిజన్ కు చెందిన సీనియర్ నేత శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఇయ్యాల మాజీ రాజ్యసభ సభ్యుడు, సీనియర్ కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉషశ్రీ మాట్లాడుతూ..తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించినందుకు మా రాజకీయ గురువు హనుమంతరావు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత, గ్రేటర్ హైదరాబాద్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సునీతా రెడ్డి, ప్రధాన కార్యదర్శి లావణ్య, ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ ప్రభాకర్, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ జమీర్ తదితరులు ఉన్నారు.



ఆర్టీసీ కార్మికులకు గుడ్‌న్యూస్.. ఆ బిల్లుకు గవర్నర్ ఆమోదం

2



ప్రధాని మోదీ సరికొత్త రికార్డ్.. దేశంలోని 508 రైల్వే స్టేషన్లకు మహర్దశ.. తెలుగు రాష్ట్రాల్లో..

2



'బలగం' సినిమా చూసి నా ఫ్యామిలీ ఆ ప్రశ్న వేసింది: - అసెంబ్లీలో కేటీఆర్

2

### బస్తీ, కాలనీ అనే తేడాలేకుండా..

# అద్దంలా రోడ్లు..

**న్యూపటేల్ నగర్లో సీసీ రోడ్డు పనులు..**

**ప్రారంభించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 5:** అంబర్ పేట నియోజకవర్గ వ్యాప్తంగా మెయిన్ రోడ్లతో పాటు బస్తీ, కాలనీ అనే తేడా లేకుండా రోడ్లను అద్దంలా తీర్చిదిద్దు తున్నామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ చెప్పారు. ఇయ్యాల శనివారం అంబర్ పేట డివిజన్ న్యూ పటేల్ నగర్ లో రూ. 15 లక్షల అంచనా వ్యయంతో కొత్తగా వేయనున్న సీసీ రోడ్డు పనులను లోకల్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. .అనంతరం ఆయా బస్తీ వాసులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో జోరుగా అభివృద్ధి పనులు జరుగను న్నాయన్నారు. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో బీటీ, సీసీ, వీడీసీసీ రోడ్డు పనులను చేపడుతున్నట్లు చెప్పారు. కొన్ని కోట్లు ఖర్చుపెట్టి బస్తీలు, కాలనీల్లో రోడ్లను నిర్మిస్తున్నామని తెలిపారు. రోడ్లతో పాటు మంచినీరు, డ్రైనేజీ, వర్షపునీటి పైప్‌లైన్ పనులను కూడా ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆయా బస్తీలు, కాలనీల్లో నిర్మిస్తున్న రోడ్లను నాణ్యతతో ఏర్పాటు చేయాలని, ఈ విషయంలో బస్తీ, కాలనీ ప్రజలు కూడా రోడ్డు పనులను పరిశీలించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఈ యాదగిరి రెడ్డి, వర్క్ఇన్ స్పెక్టర్ దుర్గ, రమేష్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముది రాజ్, నాయకులు, బస్తీ వాసులు పాల్గొన్నారు.



న్యూపటేల్ నగర్ లో కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్‌తో కలసి సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



న్యూపటేల్ నగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కాలేరు



న్యూపటేల్ నగర్‌లో డ్రేనేజీ సమస్యను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలేరు కాలేరు వెంకటేశ్

### అంబర్‌పేట డివిజన్‌లో..

# ఎమ్మెల్యే కాలేరు గుడ్ మార్నింగ్ వాక్

**లోకల్ ప్రాబ్లమ్స్‌పై ఆరా**

**ఇయాల్టీ న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 5:** అంబర్ పేట డివిజన్ లో ఇయ్యాల పొద్దుగాల ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మార్నింగ్ వాక్ చేపట్టారు. స్థానిక సమస్యలపై ఆరా తీశారు. లోకల్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్‌తో కలిసి న్యూ పటేల్ నగర్ , పటేల్ నగర్, చెన్నారెడ్డి నగర్ బస్తీల్లో ఆయన ఇంటింటికీ తిరుగుతూ యోగ క్షేమాలు అరుసుకోవడంతో పాటు స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ సమస్య, లోవాటర్ ప్రెషర్, రోడ్ల సమస్యలను స్థానికులు ప్రస్తావించగా వెంటనే సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉదయం 9 గంటల లోపు ఉద్యోగాలకు వెళ్లే వారు వారి వారి బస్తీలలో కాలనీలలో ఉన్న సమస్యలను, తెలుసుకోవాలన్న ఉద్దేశంతో మార్నింగ్ వాక్ లో భాగంగా ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బస్తీ ప్రజలు, అంబర్ పేట్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.



**ఇయాల్టీ న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 5:**

రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు కిశోర్ గౌడ్ ఇయ్యాల తన పుట్టిన రోజు సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా అంబర్ పేటలో తన నివాసంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.



**ఇయాల్టీ న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 5:**

నేషనల్ బ్యాక్వర్డ్ క్లాస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన అంబర్ పేటకు చెందిన సీనియర్ బీజేపీ నేత గంధ మల్ల ఆనంద్ గౌడ్ ను ఇయ్యాల శనివారం పలువురు బీజేపీ నాయకులతో పాటు గౌడ్ సంఘం నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. నాయిని బుచ్చి రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, హరీష్ తదితరులు ఉన్నారు.



**ఇయాల్టీ న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 5:**

భారత్ సేవాశ్రం సంఘ్ ఆధ్వర్యంలో ఇయ్యాల శనివారం అంబర్ పేట లకోటియా ప్రభుత్వ బడిలో సేవా కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవాశ్రం ప్రతినిధులతో పాటు బీజేపీ నాయకులు గౌతమ్ రావు, బి.వెంకటరెడ్డి, నాగభూషణంచారి, శ్యామ్ రాజ్, వనం రమేష్, జి.ఆనంద్ గౌడ్ , యశ్వంత్, బిక్షపతి, రాంబాబు, జయకుమార్, రామచందర్, భాస్కర్ గౌడ్, తిరుపతి గుప్తా తదితరులు ఉన్నారు.



### ప్రజలకు మంచినీళ్లు

# తాగిస్తున్నాం..

### ప్రతిపక్షాలకు మూడు చెరువుల నీళ్లు తాగిస్తాం : మంత్రి కేటీఆర్

**ఇయాల్టీ న్యూస్, హైదరాబాద్ , ఆగస్టు 5 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం కింద ప్రజలందరికీ మంచినీళ్లు తాగిస్తున్నామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. ప్రతిపక్షాలకు మూడు చెరువుల నీళ్లు తాగిస్తాం.. మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రిగా కూర్చుంటారు.. మీరు అక్కడ ఉంటారో లేదో చూసుకోవాలని ప్రతిపక్షాలను ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యానించారు. పల్లె, పట్టణ ప్రగతి పథకాలపై శాసనసభలో చేపట్టిన స్వల్పకాలిక చర్చపై మంత్రి కేటీఆర్ వివరణ ఇచ్చారు.

## అసెంబ్లీలో తలసాని వర్సెస్ భట్టి విక్రమార్క

**ఇయాల్టీ న్యూస్, హైదరాబాద్ , ఆగస్టు 5:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో అధికార ప్రతిపక్షాల మధ్య వాడీవేడిగా చర్చలు సాగుతున్నాయి. ఈ క్రమంలో బీఆర్?ఎస్, కాంగ్రెస్? నేతల మధ్య సమస్యలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. సీఎం కేసీఆర్ పాలనలో హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. అమెరికాతో పోటీపడుతున్న నగరాన్ని చూసి ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయని ఎద్దేవా చేశారు. పట్టణ ప్రగతి అంశంపై శాసన సభలో చర్చిస్తున్న



సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే, సీఎల్?పీ లీడర్ భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ఇప్పుడు వస్తున్న ఆదాయమంతా తమ హయాంలో పునాదులు వేసిన వాటి ఫలాలే అన్నారు. ఓఆర్ఆర్, మెట్రో, ఫ్లై ఓవర్లు తదితర ఎన్నో అభివృద్ధి పనుల్ని సిటీలో కాంగ్రెస్ చేపట్టడం వల్లే ఇంతలా అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. 2 లక్షల డబుల్ బెడ్రూం ఇళు కట్టామని గొప్పలు చెప్పిన సీఎం కేసీఆర్?కనీసం హైదరాబాద్? పరిధిలో 1లక్ష ఇళ్లను కూడా చూపించలేకపోయారని ఆరోపించారు. తాము సంపదను సృష్టిస్తే బీఆర్ఎస్? సర్కార్ ప్రభుత్వ స్థలాలు అమ్ముతోందని ఆరోపించారు.





### "ఆర్టీసీ బిల్లును బీ

# జేపీ స్వాగతిస్తోంది..

### మాపై అసత్య ప్రచారాలొద్దు" : ఈటల

**ఇయాల్టీ న్యూస్,హైదరాబాద్, ఆగస్టు 5:** ఆర్టీసీని బ్రహ్మదేవుడు కూడా కాపాడలేరని గతంలో చెప్పిన కేసీఆర్.. ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడాన్ని బీజేపీ స్వాగతిస్తుందని హుజూరా బాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఆర్టీసీ విలీనం బీజేపీ పార్టీకి ఇష్టం లేనట్లుగా బీఆర్?ఎస్ నాయకులు? తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆర్టీసీ బిల్లు విషయంలో.. గవర్నర్ అందుబాటులో లేరని చెప్పారని.. కావాలని బట్ట కాల్చి గవర్నర్ మీద వేస్తున్నారని విమర్శించారు. బలవంతంగా ఆర్టీసీ ఉద్యోగులను బస్సులో ఎక్కించి రాజ్‌భవన్‌కు పంపతున్నారని అగ్రహం వ్యక్తం చేశారు.

ఆర్టీసీ కార్మికులు ఎంతో చైతన్యవంతులని.. నిజనిజాలు వారికి తెలుసన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఆర్టీసీ ఉద్యోగులకు రెండు పీఆర్‌సీలు బాకీ ఉన్నాయని గుర్తు చేశారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లు రాజ్?భవన్?లో పెండింగ్‌లో ఉన్న విషయం తెలిసిందే. సంబంధిత బిల్లుపై సందేహాలు వ్యక్తం చేస్తూ గవర్నర్ తమిళిసై.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి లేఖ రాశారు.



## వైద్య విద్య సీట్లు పెంచడంలో తెలంగాణ ముందుంది: హరీశ్ రావు

**ఇయాల్టీ న్యూస్, హైదరాబాద్ , ఆగస్టు 5 :** రాష్ట్రంలో వైద్య విద్య సీట్లు పెంచడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చరిత్ర సృష్టించారని వైద్యారోగ్య మంత్రి హరీశ్ రావు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో జిల్లాకో డిగ్రీ కాలేజీ కూడా పెట్టలేదని ఇప్పుడు ప్రతి జిల్లాకు మెడికల్ కళాశాలల్ని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. 8 ఏళ్లలో ఎన్ని వైద్య విద్య సీట్లు పెంచారని సభ్యులు అడిగిన ప్రశ్నలకు హరీశ్ రావు ఈ మేరకు సమాధానం ఇచ్చారు. భవిష్యత్తులో డిమాండ్ ఉన్న కేటగిరిల్లో పీజీ సీట్లు పెంచుతామని తెలిపారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

## ఆర్టికల్ 370 రద్దుకు నాలుగేళ్లు..
## అమర్‌నాథ్ యాత్రను నిలిపివేసిన అధికారులు

**ఇయ్యాల్టి న్యూస్, జమ్మూకశ్మీర్, ఆగస్టు 5:** అమర్ నాథ్ యాత్ర ను అధికారులు నేడు నిలిపివేశారు. జమ్మూ కశ్మీర్ కు ప్రత్యేక హోదా కల్పిస్తోన్న ఆర్టికల్ 370 ని రద్దు చేసి నేటికి నాలుగేళ్లు పూర్తైన సందర్భంగా ముందు జాగ్రత్త చర్యగా యాత్రను నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు జమ్మూ కశ్మీర్ ప్రాంతంలో అధికారులు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే శనివారం జమ్మూ బేస్ క్యాంప్ నుంచి అమర్ నాథ్ యాత్రను నిలిపివేశారు. ఆ ప్రాంతం నుంచి యాత్రకు వెళ్లేందుకు ఎవరినీ అనుమతించట్లేదు. అధికారుల చర్యతో వందలాది మంది యాత్రికులు క్యాంపులకే పరిమితమయ్యారు.జమ్మూ కశ్మీర్ కు ప్రత్యేక హోదా కల్పించే రాజ్యాంగంలోని ఆర్టికల్ 370 ని 2019 ఆగస్టు 5న కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన విషయం తెలిసిందే. అనంతరం జమ్మూ-



కశ్మీర్ ను రెండు కేంద్రపాలిత (జమ్మూ-కశ్మీర్, లడఖ్) ప్రాంతాలుగా ప్రకటించింది.





### జనసేనను మా పార్టీలో విలీనం చేస్తే...!:
## పవన్ కల్యాణ్‌కు కేఏ పాల్ ఆఫర్

**పవన్‌ను ప్రజాశాంతి పార్టీ తరఫున సీఎం అభ్యర్థిగా ప్రకటిస్తామని వెల్లడి**


**లోకేశ్ అనే పప్పును సీఎం చేయడానికి పవన్ ప్రయత్నిస్తున్నాడని వ్యాఖ్యలు**

**పవన్ ది వారాహి యాత్ర కాదని, నారాహి యాత్ర అని విమర్శలు**

**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, ఆగస్టు 5:** జనసేనాని పవన్ కల్యాణ్ కు ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ఆఫర్ ఇచ్చారు. జనసేన పార్టీని తన ప్రజాశాంతి పార్టీలో విలీనం చేస్తే పవన్ ను సీఎంగా అభ్యర్థిగా ప్రకటిస్తామని చెప్పారు. కానీ, పవన్ మాత్రం లోకేశ్ అనే పప్పును ముఖ్యమంత్రిగా చేయడానికి కంకణం కట్టుకున్నాడని విమర్శించారు. పవన్ కల్యాణ్ ఈ నెల 10 నుంచి విశాఖలో వారాహి విజయ యాత్ర మూడో దశ చేపట్టనుండగా... విశాఖలో పవన్ వారాహి యాత్రను రద్దు చేసుకోవాలని కేఏ పాల్ డిమాండ్ చేశారు. పవన్ చేపడుతున్నది వారాహి యాత్ర కాదని, నారాహి యాత్ర అని వ్యంగ్యం ప్రదర్శించారు. పవన్ కల్యాణ్ ఓ సినీ స్టార్ అయినప్పటికీ జనాలు రావడం లేదని తెలిపారు. ఈ సందర్భంగా కేఏ పాల్... టీడీపీ అధినేత చంద్రబాబు పైనా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు పులివెందులలో రూ.50 కోట్లు ఖర్చు చేసి తాను పులిని అని చెప్పుకుంటున్నాడని విమర్శించారు. వారాహి యాత్రకు వెళ్లినవారికి రూ.500 ఇస్తే, చంద్రబాబు సభలకు వెళ్లిన వారికి రూ.1000 ఇస్తున్నారని కేఏ పాల్ ఆరోపించారు.

## పేదరికమే పెద్ద కులం..
### ప్రధాని మోదీ భావోద్వేగం

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 5:** లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్నాయి. 2024లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలకు ఇప్పటికే ప్రతిపక్ష కాంగ్రెస్ సిద్ధమవుతోంది. తన కూటమి యూపీఏ పేరును ఇండియాగా మారుస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో బీజేపీ కూడా ఎన్నికలకు సిద్ధం అవుతోంది. ఇందులో భాగంగా ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలతో ప్రధాని మోదీ వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఎన్డీఏ పార్టీల ఎంపీలకు దిశానిర్దేశం చేస్తున్నారు. ఎన్డీఏ కూటమి



ఎంపీలతో సమావేశంలో భాగంగా ప్రధాని మోదీ తూర్పు ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, దక్షిణాది రాష్ట్రాలు, బీహార్, ఒడిశా, జార?ండ్ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా ప్రధాని మోదీ ఐదు కీలక సూత్రాలను పాటించాల్సిందిగా ఎంపీలకు సూచించారు. ఈ సూత్రాలను ఎట్టిపరిస్థితుల్లో ఎంపీలు పాటించాల్సిందేనని..అలాగైతేనే వచ్చే ఎన్నికల్లో గెలుస్తామని ఆదేశాలు జారీ చేశారు.

### జ్ఞానవాపి మసీదులో
## రెండో రోజు ప్రారంభమైన సర్వే


**ఇయ్యాల్టి న్యూస్, వారణాసి, ఆగస్టు 5:** ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా అధికారులు ఇవాళ కూడా జ్ఞానవాపీ మసీదులో శాస్త్రీయ సర్వే మొదలు పెట్టారు. 17వ శతాబ్ధానికి చెందిన మసీదులో.. ప్రాచీన కాలం నాటి హిందూ ఆలయం ఉందా లేదా అన్న కోణంలో పురావాస్తుశాఖ సర్వే చేపడుతున్న విషయం తెలిసిందే. శు క్రవారం కూడా మసీదులో విస్తృత రీతిలో సర్వే జరిగింది. ఇవాళ కూడా ఉదయమే సర్వే



మొదలైందని, సాయంత్రం 5 గంటల వరకు సర్వే జరుగుతుందని గవర్నమెంట్ కౌన్సిల్ రాజేశ్ మిశ్రా తెలిపారు. అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై స్టే ఇచ్చేందుకు శుక్రవారం సుప్రీంకోర్టు నిరాకరించిన విషయం తెలిసిందే. అయితే సర్వేలో భాగంగా ఎటువంటి తౌవ్వకాలు చేపట్టవద్దు అని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొన్నది.

## చంద్రయాన్ 3లో మరో కీలక ఘట్టం..
### కాసేపటి క్రితం చంద్రుడి కక్ష్యలోకి ఎంట్రీ..

**ఇయ్యాల్టి న్యూస్, శ్రీహరి కోట , ఆగస్టు 5:** భారత్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న చంద్రయాన్-3లో కీలక పరిణామం చోటుచేసుకుంది. చంద్రయాన్-3 స్పేస్ క్రాఫ్ట్ చంద్రుడి కక్ష్యలోనికి ప్రవేశించింది. చంద్రయాన్-3 ఇప్పటికే జాబిల్లి దిశగా అత్యధికదూరం పయనించింది ఇయ్యాల రాత్రి 7 గంటలకు ఇది చంద్రుని కక్ష్యలో ప్రవేశించింది. స్పేస్ క్రాఫ్ట్ లోని విక్రమ్ ల్యాండర్‌కు అన్నీ అనుకూలిస్తే ఆగస్టు 23న చంద్రుడి ఉపరితలంపై దిగతుందని ఇస్రో అంచనా వేస్తోంది. చంద్రుడిపై దిగే క్రమంలో ఎదురయ్యే




సమస్యలను ఎదుర్కొనేందుకు విక్రమ్ ల్యాండర్ సొంతంగా నిర్ణయాలు తీసుకోగలదని ఇస్రో తెలిపింది. సైంటిస్టులు. చంద్రయాన్-2లోని విక్రమ్ ల్యాండర్ కు, చంద్రయాన్-3లోని విక్రమ్ ల్యాండర్ కు ప్రధానమైన తేడా ఉందన్నారు. గతంలో ల్యాండింగ్ సమయంలో చంద్రుడి ఉపరితలాన్ని బలంగా ఢీకొట్టడంతో విక్రమ్ ల్యాండర్ లోని వ్యవస్థలు పనిచేయకుండా పోయాయి. ఈసారి అటువంటి పరిస్థితి రాకుండా, విక్రమ్ ల్యాండర్ ను మరింత అభివృద్ధి చేసినట్లు చెప్పారు సైంటిస్టులు.

### ఆర్టీసీ కార్మికులకు గుడ్‌న్యూస్..
# ఆ బిల్లుకు గవర్నర్ ఆమోదం

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 5:** ఉత్కంతకు తెరపడింది. రూట్ క్లియర్ అయ్యింది. టీఎస్‌ఆర్టీసీ ఉద్యోగులకు ఇది గుడ్ న్యూస్ అని చెప్పాలి. కీలకమైన ఆర్టీసీ బిల్లుకు ఎట్టకేలకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆమోదం తెలిపారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంకి సంబంధించిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టేందుకు గవర్నర్ తమిళిసై ఓకే చెప్పారు.ఆర్టీసీ ముసాయిదా బిల్లు విషయంలో గవర్నర్ తమిళిసై ఐదు అంశాలపై ప్రభుత్వాన్ని వివరణ కోరారు. కేసీఆర్ ప్రభుత్వం ఆ అంశాలపై వివరణ ఇచ్చింది. ఆ వివరణతో సంతృప్తి చెందిన గవర్నర్ తమిళిసై.. ఆర్టీసీ బిల్లుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.
కేవలం ఆర్టీసీ ఉద్యోగులను మాత్రమే ప్రభుత్వంలో విలీనం చేస్తున్నట్లు గవర్నర్ కు తెలిపింది ప్రభుత్వం. ఆర్టీసీ కార్పొరేషన్ అలాగే కొనసాగుతుందని వివరణ ఇచ్చింది. కేంద్ర గ్రాంట్ల విషయంలో న్యాయపరమైన వివాదాలకు తావులేదని స్పష్టం చేసింది. ఈ వివరణ పట్ల



గవర్నర్ తమిళిసై సంతృప్తి వ్యక్తం చేస్తూ ఆర్టీసీ బిల్లుకు ఆమోద ముద్ర వేశారు.గవర్నర్ ఆమోదం తెలపడంతో ఆర్టీసీ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వానికి లైన్ క్లియర్ అయ్యింది. ఇక, బిల్లుకు గవర్నర్ తమిళిసై గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.
ఆర్టీసీ బిల్లును గవర్నర్ ఆమోదించకపోవడం కార్మికులను ఆందోళనకు గురించి చేసింది. ఆర్టీసీ కార్మికులు ఆగ్రహానికి గురయ్యారు. గవర్నర్ వైఖరికి నిరసగా రాజ్ భవన్ ముట్టడికి పిలుపునిచ్చారు. కచ్చితంగా ఇవాళ బిల్లుని ఆమోదించాల్సిందే అంటూ కార్మికులు డిమాండ్ చేశారు.ఈ పరిస్థితుల్లో పాండిచ్చేరిలో ఉన్న గవర్నర్ తమిళిసై ఆర్టీసీ కార్మిక నేతల సంఘాలతో వీడియో కాన్ఫరెన్స్ లో చర్చలు జరిపారు. బిల్లుకి సంబంధించి తాను కొన్ని ప్రశ్నలు లేవనెత్తానని, దానికి ప్రభుత్వం నుంచి వివరణ రాగానే ఈ రోజు సాయంత్రం సభలో బిల్లును ప్రవేశ పెట్టే విధంగా తాను బిల్లును ఆమోదిస్తానని ఆర్టీసీ కార్మిక నేతల సంఘాలకు హామీ ఇచ్చారు గవర్నర్ తమిళిసై. అన్నట్టుగానే ఆర్టీసీ బిల్లును సభలో ప్రవేశపెట్టేందుకు ఆమోదం తెలిపారు గవర్నర్ తమిళిసై.

## ప్రధాని మోదీ సరికొత్త రికార్డ్..
### దేశంలోని 508 రైల్వే స్టేషన్లకు మహర్దశ.. తెలుగు రాష్ట్రాల్లో..

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 5:** కేంద్రంలోని మోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్లను స్మార్ట్ రైల్వే స్టేషన్‌లు మార్చబోతోంది. రైల్వే స్టేషన్లను పునర్నిర్మించడమే కాకుండా ఆధునీకరించనున్నారు. ఈ రైల్వే స్టేషన్లు స్మార్ట్ సిటీలకు ఏమాత్రం తీసిపోకుండా ఉండనున్నాయి. సరిపోతాయి. ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి ఈ పెద్ద బహుమతిని అందించనున్నారు . ఆగస్టు 6న దేశవ్యాప్తంగా 508 రైల్వే స్టేషన్లు పునరాభివృద్ధి చెందుతాయి. ప్రధాని మోదీ దీనికి శంకుస్థాపన చేస్తారు. భారతదేశంలోని రైల్వే స్టేషన్లు అమృత్ భారత్ స్టేషన్ పథకం



కింద అభివృద్ధి చేయబడతాయి. అభివృద్ధి పథంలో దూసుకుపోయిన తర్వాత ఈ రైల్వేస్టేషన్లు ప్రపంచ స్థాయికి చేరుకోనున్నాయి.అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద దేశంలోని 508 రైల్వే స్టేషన్లు రూపాంతరం చెందనున్నాయి. అలాంటి రైల్వే స్టేషన్లను ఎంపిక చేసిన కేంద్రం వాటిని ఆధునీకరించే పనులు చేపట్టింది. రేపు ఆదివారం 6న ప్రధాని నరేంద్ర మోదీ ఆ స్టేషన్లకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ పథకంలో దేశంలోని మొత్తం 1309 రైల్వే స్టేషన్ల రూపు రేఖలు అద్భుతంగా మారనున్నాయి. తొలిదశలో 508 రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేయనున్నారు. ఈ పని మొత్తం వ్యయం 24,470 కోట్లకు పైగా ఉంటుంది. ఈ నిధులతో ఈ స్టేషన్లను స్మార్ట్‌గా తీర్చిదిద్దనున్నారు. ఈ రైల్వే స్టేషన్లను సిటీ సెంటర్‌లో అభివృద్ధి చేయనున్నారు. అందుకు సంబంధించిన మాస్టర్ ప్లాన్ సిద్ధమవుతోంది. ఈ రైల్వే స్టేషన్లను నగర అభివృద్ధికి సాధనంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది.




### ఆర్టీసీ కార్మికులకు కార్పొరేషన్ కంటే
## మెరుగైన జీతాలు..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 5:** ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ రూపొం దించిన బిల్లులో అభ్యంతరాలు ఉన్నాయంటూ గవర్నర్ తమిళిసై బిల్లును అడ్డుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గవర్నర్ లేవనెత్తిన అభ్యంతరాలపై ప్రభుత్వం వివరణ ఇచ్చింది. ఈమేరకు కాపీని రాజ్‌భవన్‌కు పంపించింది. ఆర్టీసీ కార్మికులకు కార్పొరేషన్ కంటే మెరుగైన జీతాలు ఉంటాయని ప్రభుత్వం అందులో పేర్కొన్నది. విలీనమైన తర్వాత రూపొందించే గైడ్‌లైన్స్‌లో అన్ని అంశాలు ఉంటాయని తెలిపింది. కేంద్ర ప్రభుత్వ వాటా, 9వ షెడ్యూల్ సమస్యలను ఆంధ్రప్రదేశ్ తీరుగానే పరిష్కరిస్తామని వెల్లడించింది. తెలంగాణలోని ఆర్టీసీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీంతో కేబినెట్ నిర్ణయానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బిల్లు రూపొందించింది. ప్రస్తుతం కొనసాగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ఆర్టీసీ విలీనం బిల్లు పాస్ చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నది. కానీ ఆర్టీసీ విలీనం బిల్లుకు రాజ్‌భవన్ మోకాలడ్డుతోంది. సాంకేతికంగా మనీ బిల్లు కావడంతో గవర్నర్ కాన్సెంట్ కోసం రాష్ట్ర సర్కార్ పంపింది. అయితే బిల్లుపై గవర్నర్ పలు అభ్యంతరాలను వెలిబుచ్చారు. బిల్లు ఆమోదానికి తనకు కొంత సమయం కావాలని చెప్పారు. దీంతో సభలో ఆర్టీసీ బిల్లును ప్రవేశపెట్టడానికి అడ్డంకిగామారింది. ఈ నేపథ్యంలో గవర్నర్ వ్యవహారశైలికి నిరసనగా ఆర్టీసీ కార్మికులు జంగ్‌సైరన్ పూరించారు. ఇయ్యాల శనివారం ఉదయం 2 గంటలపాటు బస్సులను నిలిపివేశారు. డిపోల ముందు ధర్నా నిర్వహించారు. గవర్నర్ బంగ్లాను ముట్టడించిన ఆర్టీసీ కార్మికులు, సిబ్బంది.. రాజ్‌భవన్ ముందు బైఠాయించారు. దీంతో రాజ్‌భవన్ వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. ఈ నేపథ్యంలో గవర్నర్ లేవనెత్తిన అభ్యంతరలకు ప్రభుత్వం వివరణ ఇచ్చింది.

### 18 ఏళ్లకే ఎన్నికల్లో
## పోటీ చేసే అవకాశం..
### స్టాండింగ్ కమిటీ సిఫార్సు.. ఇదిగో వివరాలు

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 5:** భారత్‌లో మరికొన్ని నెలల్లోనే పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు అలాగే లోక్ సభ ఎన్నికలు జరుగుతున్నాయి. ఏ రాష్ట్రాల్లో ఎవరు గెలుస్తారని.. కేంద్రంలో అధికారం ఎవరు చేపడుతారనే ఆసక్తి ప్రజల్లో నెలకొంది. అయితే ఎన్నికలకు సంబంధించి ఓ కీలకమైన విషయంపై చర్చ జరుగుతోంది. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థుల కనీస వయస్సు తగ్గింపుపై చర్చలు జరుగుతున్నాయి. ఈ మేరకు కేంద్ర న్యాయశాఖకు చెందిన పార్లమెంటరీ స్థాయి సంఘం వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కనీస వయస్సుపై అధ్యయనం చేసింది. అలాగే ఇందుకు సంబంధించి నివేదికను కూడా అందజేసింది.



ప్రస్తుతం ఎన్నికల్లో పోటీ చేయాలంటే కనీస వయసు 25 సంవత్సరాలు ఉంది. ఇప్పుడు ఆ వయస్సును 18 సంవత్సరాలకు తగ్గించాలని పార్లమెంటరీ స్థాయి సంఘం సిఫార్సు చేసింది. అయితే కేంద్ర ప్రభుత్వం కూడా ఈ ప్రతిపాదనను అంగీకరించిందని.. అందుకోసం వయస్సు తగ్గించేందుకు సిద్ధమైతున్నట్లు సమాచారం.
ఇండియాలో జరిగే ఎన్నికల విషయంలో యువత విశ్వసనీయమైన అలాగా బాధ్యతాయుతంగా రాజకీయ భాగస్వాములు కాగలరని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ తెలిపింది. అందుకోసమే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థుల కనీస వయస్సును 18 సంవత్సరాలకు తగ్గించాలని సూచించింది. అయితే దీనిపై కేంద్ర ప్రభుత్వం తదుపరి నిర్ణయాన్ని ప్రకటించాల్సి ఉంది. మరోవైపు ఎన్నికల సంఘం మాత్రం ఈ ప్రతిపాదనను వ్యతిరేకించింది. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థుల కనీస వయస్సుపై పలు వ్యాఖ్యలు చేసింది. 18 సంవత్సరాల వయస్సు ఉన్నవారు.. పార్లమెంటు, రాష్ట్ర శాసన సభలలో సభ్యులుగా ఉండేందుకు కావాల్సిన అనుభవం, పరిపక్వత కలిగి ఉండాలని ఆశించడం అవాస్తవికంగా ఉందని ఎన్నికల సంఘం చెప్పింది.

## 'బలగం' సినిమా చూసి నా ఫ్యామిలీ ఆ ప్రశ్న వేసింది: అసెంబ్లీలో కేటీఆర్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , ఆగస్టు 5:** సిరిసిల్ల నియోజకవర్గానికే చెందిన ఎల్దండి వేణు తీసిన బలగం సినిమా చాలా బాగుందని, ఆ సినిమాలో బంధాలను, అనుబంధాలను చూపించిన తీరు అందర్నీ కన్నీరు పెట్టించిందని, ఈ సినిమాలో బంధాలతో పాటు పల్లె ప్రకృతిని చూపించారని మంత్రి కేటీఆర్ అన్నారు. శనివారం అసెంబ్లీలో పల్లె, పట్టణ ప్రగతిపై చర్చ సందర్భంగా మాట్లాడుతూ... ఈ సినిమా షూటింగ్ మొత్తం వేములవాడ నియోజకవర్గంలోని కోనారావుపేటలో జరిగిందన్నారు. తానూ కుటుంబ సభ్యులతో పాటు ఈ సినిమాను చూశానని, ఈ సినిమాలో గ్రామంలో పల్లె ప్రకృతి కనిపించిందని కేటీఆర్ అన్నారు. సినిమాను చూసిన తన కుటుంబ సభ్యులు బలగంలో ఉన్న ఊరు కోనారావుపేటనా? కోనసీమనా? అని అడిగారని చెప్పారు. కేసీఆర్ తెలంగాణ గ్రామాలను ఈ స్థాయిలో అభివృద్ధి చేశారన్నారు. తెలంగాణ గ్రామాలు కోనసీమలా మారాయన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ తెలంగాణలోని వివిధ గ్రామాలకు చెందిన ఫోటోలను అసెంబ్లీలో ప్రదర్శించారు. ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి వనం, డంప్ యార్డ్, మిషన్ కాకతీయ చెరువు, మిషన్ భగీరథ ట్యాంకులు, వైకుంఠధామం కనిపిస్తాయన్నారు. ఏ గ్రామం ఫోటో తీసినా ఇవన్నీ కనిపిస్తాయన్నారు.



ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

## భారత మహిళల ఆర్చరీ బృందం చరిత్ర...
# ప్రధాని మోదీ ప్రశంస

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 5:** ప్రపంచ ఆర్చరీలో ఇన్నేళ్ల కరవును తీర్చుతూ... తెలుగమ్మాయి వెన్నం జ్యోతిసురేఖ, అదితి గోపీచంద్ స్వామి, ప్రణీత్ కౌర్ లతో కూడిన భారత జట్టు ఫైనల్లో మెక్సికోను ఓడించింది. దేశానికి అపురూప విజయాన్ని అందించిన భారత మహిళల ఆర్చరీ టీమ్ పై అభినందనల వర్షం కురుస్తోంది. తాజాగా, ప్రధాని నరేంద్ర మోదీ కూడా భారత మహిళా ఆర్చర్ల అద్వితీయ ప్రదర్శన పట్ల హర్షం వ్యక్తం చేశారు. వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్టు తెలిపారు. ప్రపంచ ఆర్చరీ చాంపియన్ షిప్ లో భారత్ కు తొలిసారిగా బంగారు పతకాన్ని అందించారు... మిమ్మల్ని చూసి దేశం గర్విస్తోంది అంటూ ప్రశంసా వాక్యాలు పలికారు. మీ అమోఘమైన కృషి, మీ అకుంఠిత దీక్ష ఫలితమే ఈ అద్భుత విజయం అని ప్రధాని మోదీ కొనియాడారు.





## ఆమె వలపు ఖరీదు.... నిండు ప్రాణం...
# అనాధలుగా చిన్నారులు?

**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, ఆగస్టు 5:** పిల్లాపాపలతో సంతోషంగా గడుపుతున్న పచ్చని సంసారంలో సోషల్ మీడియా నిప్పులు కురిపించింది. చివరకు కట్టుకున్న భార్యే వివాహేతర సంబంధం మోజులో ప్రియుడితో కలిసి భర్త ప్రాణాలు తీసేలా చేసింది. ఓ పక్క తండ్రి మరణం, మరోపక్క తల్లినీ పోలీసులు తీసుకువెళ్లడంతో ఆ చిన్నారులు ఏం చేయాలో తెలియక తల్లడిల్లి పోతున్నారు. ఈ దారుణ ఘటన ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం నారాయణపురంలో వెలుగు చూసింది. చిత్తూరు జిల్లా చంద్రగిరి కి చెందిన కురిపాటి చంద్రశేఖర్(39) కు 2013లో అదే ప్రాంతానికి చెందిన భువనేశ్వరి అనే మహిళతో వివాహమైంది. వారికి తొమ్మిదేళ్ల నిత్యశ్రీ, ఐదేళ్ల సిద్ధార్థ సంతానం. కొంతకాలం క్రితం బ్రతుకు తెరువు కోసం చంద్రశేఖర్ ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం నారాయణపురం వచ్చాడు. ఇక్కడ ఉన్న ఒక సిరామిక్ ఫ్యాక్టరీలో సూపర్వైజర్ గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలోనే స్థానిక టూరింగ్ పేటలో ఓ ఇల్లు అద్దెకు తీసుకొని భార్య బిడ్డలతో జీవనం సాగిస్తున్నారు.

చేబ్రోలు పోలీసుల కథనం ప్రకారం వారి పండంటి ఆ కాపురంలో సోషల్ మీడియా కాల యముడిలా ప్రవేశించింది. చంద్రశేఖర్ భార్య భువనేశ్వర్ కి ఇన్ స్ట్రా గ్రాం లో తాడేపల్లిగూడెం కు చెందిన ఒక యువకుడితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త పెరిగి ప్రేమగా మారి వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఈ క్రమంలోనే భార్య భువనేశ్వరి వ్యవహారంపై చంద్రశేఖర్ కు అనుమానం వచ్చింది. దీంతో వారి వివాహ బంధంలో గొడవలు ప్రారంభమయ్యాయి. ఈ గొడవలు రాను రాను పెరిగి పెద్దవయ్యాయి. తన ప్రియుడిని కలవడానికి తన భర్త అడ్డంగా ఉన్నాడని అతనిపై కక్ష పెంచుకుంది భువనేశ్వరి . దీంతో చంద్రశేఖర్ ను ఎలా అయినా మట్టు పెట్టాలని పథకం రచించింది. ఎప్పటిలాగే ఇంటికి వచ్చిన చంద్రశేఖర్ భోజనం చేసి పడుకున్నాడు.

అయితే ఇదే అదునుగా భావించిన భువనేశ్వరి తన ప్రియుడిని ఇంటికి రప్పించింది.




ఇద్దరూ కలిసి నిద్రపోతున్న చంద్రశేఖర్ మెడ మీద బలంగా కత్తితో పొడిచారు. దీంతో రక్తపుమడుగులో గిలగిలా కొట్టుకుంటూ చంద్రశేఖర్ అక్కడికక్కడే ప్రతి చెందాడు. అనంతరం భువనేశ్వరి ప్రియుడు అక్కడి నుంచి పారిపోయాడు. అయితే తెల్లారి నిద్రలేచిన పిల్లలు ఎంతకీ తన తండ్రి మాట్లాడకపోవడంతో ఇంటి యజమాని వద్దకు వెళ్లి చెప్పారు. చంద్రశేఖర్ ను చూసిన ఇంటి యజమాని అతను హత్యకు గురైనట్టు అనుమానించి వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ తో దర్యాప్తు ప్రారంభించారు. కట్టు కథతో పోలీసులను ఏమార్చి చంద్రశేఖర్ విగత జీవిగా పడి ఉంటే ఆయన భార్యలో స్థానికులకు ఏమాత్రం బాధ కనిపించలేదు.

## వీడి తెలివి తెల్లార... గోల్డ్ స్మగ్లింగ్‌లో
# కొత్త కోణం.. అయినా దొరికేశాడు!


**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 5:** మన దేశంలో బంగారానికి ఉన్న క్రేజ్ మరే ఇతర వస్తువుకు ఉండదు. అందుకే గోల్డ్ ధరలు డిమాండ్‌కు తగ్గట్టుగానే ఎప్పుడూ ఆకాశంలోనే స్థిరపడి ఉంటాయి. ప్రస్తుతం సామాన్య, మధ్య తరగతి ప్రజలు పసిడి వైపు చూడాలంటే కూడా భయపడిపోయేలా భగ్గుమంటోంది బంగారం ధర. మరోవైపు ఇతర దేశాలు,ప్రాంతాల నుంచి అక్రమంగా బంగారాన్ని తరలిస్తూ పుత్తడిని మరింత ప్రియంగా మార్చేస్తున్నారు కొందరు కేటుగాళ్లు. ఎయిర్‌పోర్టులు, సరిహద్దుల్లో ఎంత పటిష్ట నిఘా ఏర్పాటు చేసినా కూడా అక్రమార్కులు ఆగడం లేదు.. రోజు రోజుకు బంగారం అక్రమ రవాణా పెరిగిపోతోంది. గుట్టుగా గోల్డ్‌ను అక్రమంగా తరలించేందుకు కొత్త కొత్త మార్గాలు అన్వేషిస్తున్నారు స్మగ్లర్లు.ఒంటికి వేసుకుని షర్ట్ బటన్‌లో బంగారం, షూలలో, సూట్ కేసుల్లో.. చివరకు మందు బిల్లలుగా మార్చి కడుపులో దాచుకుని వచ్చిన ఘటనలు కూడా కస్టమ్స్ అధికారులు ఛేదించారు. ఇలా చిత్ర విచిత్రాలుగా బంగారం అక్రమ రవాణా చేస్తున్న స్మగ్లర్లు..గోల్డ్‌ని ఎక్కడా దాచినా కస్టమ్స్ అధికారులు కనిపెట్టేశారు. ఇక తాజాగా పట్టుబడి స్మగ్లర్ మరరో కొత్త పథకం వేశాడు.. వినూత్నంగా ఆలోచించి బంగారంతో చీర తయారుచేశాడు. తన దుస్తుల్లో కలిపేశాడు. అయినప్పటికీ అధికారులకు దొరికిపోయాడు. నిన్న శుక్రవారం రోజున శంషాబాద్ విమానాశ్రయంలో బంగారు చీర పట్టుబడింది. హైదరాబాద్‌లోని ఆర్‌జిఐ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు బంగారం స్మగ్లింగ్ చేస్తున్న ఓ ప్రయాణికుడిని పట్టుకుని అతని వద్ద నుండి 471 గ్రాముల గోల్డ్ శారీని స్వాధీనం చేసుకున్నారు. దుబాయ్ నుంచి వచ్చిన ఓ ప్రయాణికుడు తన లగేజీలో బంగారాన్ని దాచి బట్టలపై స్ప్రే చేసి దేశంలోకి అక్రమంగా తరలించేందుకు ప్రయత్నించాడు.అనుమానం వచ్చిన కస్టమ్స్ అధికారులు ప్రయాణికుడిని తనిఖీ



చేసి రూ.28.1 లక్షల విలువైన బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ కొనసాగుతోంది. అయితే, బంగారాన్ని లిక్విడ్ గా మార్చి ఎవరికీ ఎలాంటి అనుమానం రాకుండా.. చీరపై స్ప్రే గా కొట్టి, స్మగ్లింగ్ చేసిన కేటుగాడి తెలివితేటలకు అధికారులు సైతం ఆశ్చర్యపోతున్నారు.

## తోషాఖానా కేసు...పాక్ మాజీ ప్రధాని
# ఇమ్రాన్ ఖాన్‌కు మూడేళ్ల జైలుశిక్ష

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 5:** ఇస్లామాబాద్: తోషాఖానా కేసులో పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ దోషిగా తేలారు. ఇస్లామాబాద్ ట్రయల్ కోర్టు ఆ కేసులో ఇవాళ తుది తీర్పు వెలువరించింది. ఇమ్రాన్ ఖాన్‌కు మూడేళ్ల జైలు శిక్ష విధించారు. అక్రమ పద్ధతిలో ఇమ్రాన్ బహుమతుల్ని అమ్ముకున్నట్లు తేల్చారు. ఇమ్రాన్‌కు ఈ కేసులో లక్ష రూపాయాల జరిమానా విధించారు. ఇమ్రాన్‌పై నమోదు అయిన ఆరోపణలు రుజువైనట్లు ఇవాళ విచారణ సమయంలో అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి హుమాయున్ దిలావర్ పేర్కొన్నారు.ఎన్నికల సంఘానికి ఇమ్రాన్ కావాలనే తప్పుడు వివరాలను వెల్లడించినట్లు కోర్టు



తెలిపింది. ఎలక్షన్ చట్టంలోని 174వ సెక్షన్ ప్రకారం కోర్టు ఆయనకు మూడేళ్ల జైలు శిక్ష విధించింది. కోర్టు ఆదేశాల అమలు కోసం కాపీ ఆర్డర్‌ను ఇస్లామాబాద్ పోలీసు చీఫ్‌కు పంపించాలని జడ్జి దిలావర్ తెలిపారు.దోషిగా తేలిన ఇమ్రాన్‌ను లాహోర్‌లో అరెస్టు చేశారు. కోట్ లక్‌పత్ జైలుకు ఆయన్ను తరలిస్తున్నట్లు పంజాబ్ పోలీసులు వెల్లడించారు. జమాన్ పార్క్ కు భారీ సంఖ్యలో వచ్చిన పోలీసులు ప్రత్యేక వాహనంలో ఆయన్ను జైలుకు తరలించారు.

# కుల్గాంలో ఎన్‌కౌంటర్..
## ఉగ్రవాదుల కాల్పుల్లో ముగ్గురు జవాన్లు వీరమరణం

**ఇయ్యాల్టి న్యూస్, శ్రీనగర్, ఆగస్టు 5:** జమ్ముకశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు జవాన్లు వీరమరణం పొందారు. కుల్గాం లోని హలాన్ అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నారనే సమాచారంతో భద్రతా బలగాలు కార్డన్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో



ఉగ్రవాదులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. గాలింపు కాస్తా ఎన్‌కౌంటర్‌గా మారిపోవడంతో ఉగ్రవాదుల కాల్పుల్లో ముగ్గురు సైనికులు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో హుటాహుటిన వారిని దవాఖానకు తరలించారు. అయితే చికిత్స పొందుతూ వారు మరణించారని శ్రీనగర్ కేంద్రంగా పనిచేస్తున్న చినార్ కార్ప్స్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా వెల్లడించింది. కాగా, అధికారులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. అదనపు సైనిక బలగాలతో ఉగ్రవాదుల కోసం గాలింపు కొనసాగుతున్నదని అధికారులు వెల్లడించారు.

# ఫ్రీ గిఫ్టులు ఇస్తానంటూ యూట్యూబర్ ప్రకటన.. న్యూయార్క్‌లో ఎగబడ్డ జనం!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 5:** 21 ఏళ్ల ఆన్‌లైన్ ఇన్‌ఫ్లుయెన్సర్ కై సీనట్.. మన్‌హటన్ యూనియన్ స్క్వేర్‌లో శుక్రవారం సాయంత్రం లైవ్ స్ట్రీమింగ్ ఈవెంట్ చేయనున్నట్లు తన ఇన్‌స్టా పేజీలో వెల్లడించారు. అభిమానులను నేరుగా కలుస్తానని, వారికి 'ప్లే స్టేషన్ 5' గేమ్ కన్సోల్స్ సహా పలు గిఫ్టులు ఇస్తానని ప్రకటించాడు. దీంతో మన్‌హటన్ పార్క్‌కు భారీగా అభిమానులు పోటెత్తారు. వందలాది మంది యువత సీనట్‌ను చూసేందుకు అక్కడికి చేరుకున్నారు. దీంతో వీధులన్నీ కిక్కిరిసిపోయాయి. వీరిని అదుపు చేసేందుకు పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. కొందరు పార్క్ వీధుల్లో అల్లర్లకు పాల్పడ్డారు. వాహనాలను అడ్డగించడం, బాటిళ్లు విసరడం, కార్లను ధ్వంసం చేయడం వంటివి చేశారు. ఈ అల్లర్లలో పోలీసులు సహా పలువురు గాయపడ్డారు. ఉద్రిక్తతలు పెరిగిపోవడంతో ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా సీనట్‌ను పోలీసులు వేరే చోటుకు తరలించారు. అతడిపై క్రిమినల్ కేసు నమోదు చేసేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. సీనట్‌కు



విపరీతమైన పాప్యులారిటీ ఉంది. ట్విచ్ అనే లైవ్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లో అతడికి 65 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. యూట్యూబ్, ట్విట్టర్‌లోనూ భారీగానే ఫాలోయింగ్ ఉంది. గతేడాది 'స్ట్రీమర్ ఆఫ్ ది ఇయర్' అవార్డునూ గెలుచుకున్నాడు.

# ఫుడ్ ఛాలెంజ్.. ఈ క్రిస్పీ దోసె తినండి.. బంపర్ క్యాష్ ప్రైజ్ గెలుచుకోండి..ఎంతో తెలిస్తే ఎగిరి గంతేస్తారు..


**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 5:** దోసె చాలా మందికి ఇష్టమైన అల్పాహారం. ఎక్కువ మసాలా లేకుండా మెత్తగా, క్రిస్పీగా ఉండే దోసె భోజన ప్రియులకు నోరూరించేది. అయితే మీకు నచ్చిన దోసె తింటే ప్రైజ్ వస్తుందని మీకు తెలుసా? అవును మీరు చదివింది నిజమే. దక్షిణ భారతదేశంలోని అతి ముఖ్యమైన బ్రేక్ ఫాస్ట్‌లో దోస ఒకటి. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో కూడా దోసెను తినడానికి ఇష్టపడతారు. సాదా దోసె, సెట్ దోసె, రవ్వ దోసె, మసాలా దోసె, ఉల్లి దోసె ఇలా ఒకటి రెండు దోసెలు కాదు.. చాలా రకాలు ఉన్నాయి.. మసాలా దినుసుల హడావిడి లేకుండా, కడుపులో



ఇబ్బంది కూడా లేకుండా ఉంటుంది. కాబట్టి చాలా మంది దోసె తినడానికి ఇష్టపడతారు. అయితే, ఎక్కడైనా డబ్బులు ఇచ్చి దోసె తింటారు..? కానీ, ఇక్కడికి వెళ్తే దోసె తిన్నంత డబ్బులు ఇస్తారని తెలిస్తే ఎగిరి గంతేయాల్సిందే..! ఢిల్లీలోని దోసెల స్పెషల్ హోటల్ అటువంటి ప్రత్యేకమైన దోసె ఛాలెంజ్‌ని నిర్వహించింది. ఇక్కడ 6 అడుగుల పొడవున్న దోసె తింటే..రూ.11,000. బహుమతి పొందవచ్చు. pestolicious అనే ఇన్‌స్టాగ్రామ్ బ్లాగర్ సావి దోసా ఛాలెంజ్ వీడియోను పోస్ట్ చేశారు. వైరల్ అవుతున్న ఈ వీడియోపై నెటిజన్లు రకరకాలుగా కామెంట్స్ చేస్తున్నారు. కొందరైతే ఒక్కడినే తినేస్తానంటూ బలమైన ధీమా వ్యక్తం చేశారు. మరొకరు, భలే మంచి అవకాశం..ఈ మాత్రం లేట్ చేయకుండా ఈజీగా ఆప్లేట్ ఖాళీ చేస్తానంటూ వ్యాఖ్యానించాడు. మరో వినియోగదారుడు.. మీరు డబ్బులు దాచుకోండి..నేను ఫ్రీగానే తినిపెడతాను అంటూ కామెంట్ చేశారు.


# రాహుల్ కోసం బీహార్ నుంచి మటన్ తెప్పించి.. మరీ వండి వడ్డించిన లాలూ

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , ఆగస్టు 5:** పరువు నష్టం దావాలో రెండేళ్ల జైలు శిక్షకు గురైన కాంగ్రెస్ పార్టీ మాజీ చీఫ్ రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట లభించిన విషయం తెలిసిందే. రాహుల్ జైలు శిక్షపై అత్యున్నత న్యాయస్థానం శుక్రవారం స్టే విధించింది. ఈ తీర్పుతో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలు కూడా సుప్రీంతీర్పుపై హర్షం ప్రకటించాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ మాజీ చీఫ్ రాహుల్ గాంధీకి ఆర్జేడీ చీఫ్, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ అభినందనలు తెలిపారు. ఢిల్లీలో తన కూతురు మీసాభారతి ఇంటికి రాహుల్ గాంధీని డిన్నర్ కు ఆహ్వానించారు. శుక్రవారం రాత్రి కుమారుడు తేజస్వీ యాదవ్ తో కలిసి రాహుల్ గాంధీని స్వాగతించారు. బొకే ఇచ్చి, ఆప్యాయంగా హత్తుకుని ఇంట్లోకి తీసుకెళ్లారు. రాహుల్ కోసమని ప్రత్యేకంగా బీహార్ నుంచి మటన్ తెప్పించి, లాలూ ప్రసాద్ యాదవ్ స్వయంగా వండి వడ్డించారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు తీర్పుతో పాటు దేశ రాజకీయాలపై వారి మధ్య చర్చ జరిగిందని లాలూ ప్రసాద్ యాదవ్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.



## 12 బిలియన్ల మైళ్ల దూరంలో
# వోయేజర్ 2..
## సిగ్నల్‌ను పునరుద్ధరించిన నాసా

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 5:**కొన్ని రోజుల క్రితం వోయేజర్ 2(Voyager 2) స్పేస్‌క్రాఫ్ట్‌తో సిగ్నల్ సంబంధాలు తెగిపోయాయి. అయితే ఇప్పుడు ఆ సిగ్నల్స్‌ను మళ్లీ పునరుద్దరించినట్లు నాసా పేర్కొన్నది. సుమారు 12 బిలియన్ల మైళ్ల దూరంలో ఉన్న స్పేస్‌క్రాఫ్ట్ వోయేజర్-2తో జూలైలో లింక్ తెగిపోయింది. ఆ వ్యోమనౌకకు ఉన్న యాంటినా పక్కకు జరగడంతో.. భూమికి రావాల్సిన సిగ్నల్స్ అందలేదు. దీంతో నాసా శాస్త్రవేత్తలు ఆ సిగ్నల్స్‌ను పునరుద్దరించే ప్రయత్నం చేశారు. బుధవారం రోజున నాసాకు చెందిన డీప్ స్పేస్ నెట్వర్క్ కొత్త సిగ్నల్స్‌ను పంపింది. ఆ కమాండ్‌కు వోయేజర్ 2 స్పందించినట్లు శాస్త్రవేత్తలు వెల్లడించారు. ఆస్ట్రేలియాలో ఉన్న హై పవర్ ట్రాన్స్‌మిటర్ ద్వారా రేడియో సిగ్నల్స్ పంపారు.వోయేజర్‌కు సిగ్నల్ చేరడానికి కనీసం 18 గంటల సమయం పడుతుంది. అయితే సుమారు 37 గంటల తర్వాత ఆస్ట్రేలియా నుంచి పంపిన సిగ్నల్ అందినట్లు మిషన్ కంట్రోలర్స్ ద్వారా వెల్లడైంది. వోయేజర్



2 నుంచి సైన్స్, టెలీమెట్రీ డేటా మళ్లీ అందడం ప్రారంభమైనట్లు నాసా తెలిపింది. ప్రస్తుతం ఆ వ్యోమనౌక నార్మల్‌గానే ఆపరేట్ చేస్తున్నట్లు తెలిపారు. అనుకున్న కక్ష్యలోనే అది వెళ్తోందన్నారు. జూలై 21వ తేదీన వోయేజర్‌కు వరుసగా నాసా సిగ్నల్స్ పంపింది. దీంతో దాని యాంటినా రెండు డిగ్రీలు పక్కకు జరిగింది. దాని వల్ల భూమికి ఆ స్పేస్‌క్రాఫ్ట్ నుంచి రావాల్సిన సిగ్నల్స్ రాలేదు. కమాండ్లను కూడా అది అందుకోలేదు. వోయేజర్ యాంటినాను భూమి వైపు చూసేందుకు ప్రోగ్రామ్‌ను రీసెట్ చేస్తారు. అయితే ఈ ఏడాది అక్టోబర్ 15వ తేదీన మరోసారి వోయేజర్2 యాంటినాను రీసెట్ చేయనున్నారు.

# వీడి ఓపికకు దండం పెట్టాల్సిందే.... ఏకంగా పది మంది అమ్మాయిల్తో పెళ్లి.. గ్రాండ్‌గా పెండ్లి దావత్ ..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 5:** సాధారణంగా పెళ్లిళ్లలో పెళ్లికొడుకు, పెళ్లికూతురు ఉండటం కామన్. ఆ ఇద్దరూ వివాహమనే బందంతో ఒక్కటై.. జీవితాంతం కలిసి ఉంటామని ప్రమాణం చేస్తారు. అయితే ఈ రోజు మనం చెప్పబోయే పెళ్లిలో వరుడు ఒక్కడే.. కానీ,10 మంది వధువులు ఉన్నారు. అవును మీరు చదివింది నిజమే.. ఒకే ఒక్కడు 10 యువతుల్ని వివాహం చేసుకున్నాడు. అమెరికాలోని న్యూయార్క్‌లో నివసిస్తున్న 28 ఏళ్ల ఇమ్మాన్యుయేల్ 10 అమ్మాయిలతో పెళ్లి చేసుకుని లస్టిన్ బీచ్ లో వేడుక చేసుకున్నాడు. దానికి సంబంధించిన వీడియోను కూడా సోషల్ మీడియాలో షేర్ చేశాడు. దానికి క్యాప్షన్‌గా ఈ రోజు నేను పది మంది పెళ్లి కూతుళ్లను వివాహం చేసుకున్నాను..వీరంతా నా భార్యలు అనే క్యాప్షన్‌తో వీడియో షేర్ చేశారు.లస్టిన్ ఈ సంబంధంలో అనేక భాషలు, అనేక వ్యక్తిత్వాలు, అనేక అందమైన ప్రదర్శనలు ఉంటాయి. కానీ మనమందరం పంచుకునేది ప్రేమ, అప్యాయతలు అని పేర్కొన్నాడు. తొమ్మిది సెకన్ల వీడియోలో తొమ్మిది మంది వధువులు తమ వరుడి చుట్టూ తిరుగుతున్నారు. పొట్టి తెల్లని బట్టలు వేసుకుని ఉన్నాడు. ఫ్లవర్ బుకే ఒకటి చేతిలో పట్టుకుని కనిపించారు. ఒక వధువు లస్టిన్ ఒడిలో కూర్చుని ఉండటం కనిపించింది.న్యూయార్క్‌లో వీళ్లు ఉంటున్న ప్రదేశంలో ఈ తరహా పెళ్లిళ్లకు గుర్తింపు ఉండదని చెబుతున్నారు. టిక్‌టాక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో లస్టిన్ కంటెంట్‌ను పోస్ట్



చేస్తాడు. అతడు సోషల్ మీడియాలో చాలా ఫేమస్. వాటిలో చాలా అశ్లీల చిత్రాలు, వీడియోలు కూడా ఉన్నాయి. ఈ వివాహం జూలై 31న జరిగింది. లస్టిన్ ఒక హైతియన్ అమెరికన్. హైతీ ఒక ఆఫ్రికన్ దేశం. ఈ 28 ఏళ్ల ఇమ్మాన్యుయేల్ వివాహ నెట్టింట చర్చనీయాంశంగా మారింది. లుస్టిన్ బీచ్ వేడుకలో 10 మంది మహిళలతో అసభ్యంగా కనిపించారు. దానికి సంబంధించిన వీడియోను కూడా సోషల్ మీడియాలో షేర్ చేశాడు. దాంతో నెటిజన్లు తీవ్రమైన కామెంట్లు చేస్తున్నారు.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

# థైస్ షోతో సెగలు రేపుతున్న చిరుత బ్యూటీ.. అందాలు దాయలేక

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 5: చిరుత సినిమాతోనే తెలుగు ఆడియెన్స్ కి పిచ్చెక్కించింది నేహా శర్మ. ఇందులో కావాల్సిన అందాల ప్రదర్శన చేసింది ఇప్పటికీ ఆ ప్రభావాన్ని చూపిస్తుంది. తరచూ నెట్టింట రచ్చ చేస్తుంది.







## పరువాలు దాచలేక .ఇబ్బంది.. కాజల్ టెంప్టింగ్ లుక్ వైరల్!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 5:చందమామకు చీర కడితే బహుశా కాజల్ అగర్వాల్ లా ఉంటదేమో. ఈ నాజూకు నడుము చిన్నది చాలీ చాలని బ్లౌజ్ ధరించి టెంప్ట్ చేసింది. కాజల్ బోల్డ్ లుక్ షాక్ ఇస్తుంది.


## చూసి ముర్వాలె.....



## టెంప్టింగ్ ఫోజులతో ... మతులు చెడగొడుతున్న


ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 5: 'బ్రో' బ్యూటీ కేతికా శర్మ పద్ధతిగానే నెట్టింట అందాల దుమారం రేపుతోంది. తాజాగా చీరకట్టులో మెరిసి మంత్రముగ్ధులను చేసింది. సంప్రదాయ దుస్తుల్లో దర్శనమిచ్చినా అందాలతో మైమరిపించింది.

# చంద్రముఖిగా కంగనా లుక్ చూశారా..
## బయపడాల్సింది పోయి మెస్మరైజ్ కావాల్సిందే...



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 5: రాఘవ లారెన్స్ , కంగనా రనౌత్ కాంబినేషన్ లో సూపర్ హిట్ మూవీకి సీక్వెల్ గా తెరకెక్కుతున్న సినిమా 'చంద్రముఖి 2'. మొదటి సినిమాకి దర్శకత్వం వహించిన పి వాసు ఈ సీక్వెల్ ని కూడా డైరెక్ట్ చేస్తున్నాడు. ఆల్రెడీ షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్స్ జరుపుకుంటుంది. వినాయక చవితి కానుకగా సెప్టెంబర్ లో ఈ సినిమా ఆడియన్స్ ముందుకు రాబోతుంది. ఇక ఒక నెల సమయమే ఉండడంతో ఇటీవలే మూవీ ప్రమోషన్స్ కూడా మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే మొన్న మూవీ నుంచి రాఘవ లారెన్స్ ఫస్ట్ లుక్ ని రిలీజ్ చేసిన మేకర్స్.. తాజాగా కంగనా ఫస్ట్ లుక్ పోస్టర్ ని విడుదల చేశారు. ఈ పోస్టర్ లో కంగనా క్లాసికల్ లుక్ లో ఒంపుసొంపుల ఒలికిస్తూ పుత్తడి బొమ్మలా కనిపిస్తుంది. ఈ చంద్రముఖికి భయపడాల్సిన ఆడియన్స్ ఈ లుక్ చూసి మెస్మరైజ్ అవ్వుతున్నారు. మరి ఆ చంద్రముఖిని ఒకసారి మీరుకూడా చూసేయండి.

# పవన్ కళ్యాణ్, సుజీత్ సినిమాకు టైటిల్ ఫిక్స్



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 5: అగ్ర హీరో పవన్‌కల్యాణ్ నటిస్తున్న తాజా చిత్రం 'ఓజీ'. సుజీత్ దర్శకత్వం వహిస్తున్నారు. 'ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా రూపొందిస్తున్న ఈ చిత్రంలో పవన్‌కల్యాణ్ పాత్ర ట్కస్టైలిష్‌గా ఉంటుందని చెబుతున్నారు. ఇప్పటికే అరవైశాతం చిత్రీకరణ పూర్తి చేసుకుంది. ఈ సినిమా టైటిల్ గురించి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కొద్ది రోజుల కిత్రం విడుదల చేసిన పోస్టర్‌లో 'ఓజీ'.. 'దే కాల్ హిమ్ ఓజీ' అంటూ ట్యాగ్‌లైన్‌ను రివీల్ చేశారు. తాజాగా సోషల్‌మీడియాలో టైటిల్ గురించి ఓ అభిమాని అడిగిన ప్రశ్నకు చిత్ర నిర్మాణ సంస్థ స్పందించింది. ఈ చిత్రానికి 'ఓజీ' అనే టైటిల్‌ను ఖరారు చేయబోతున్నామని పేర్కొంది. దీంతో టైటిల్ విషయంలో స్పష్టత వచ్చినట్లయింది. ఈ చిత్రంలో ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తున్నది. డివీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు.

## ఎంట్రన్స్ పరీక్షలో పాస్ అయిన పవిత్ర లోకేశ్..మరోసారి వార్తల్లోకి

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 5: ఇటీవలి కాలంలో సినీ రంగంలో బాగా పాప్యులర్ అయిన వ్యక్తి నటి పవిత్ర లోకేశ్. సీనియర్ నటుడు నరేశ్ తో ఆమె సహజీవనం బాగా ట్రెండ్ అయింది. ఇప్పుడు మరోసారి ఆమె వార్తల్లోకి ఎక్కారు. కన్నడ యూనివర్శిటీ నిర్వహించిన పీహెచ్డీ కామన్ ఎంట్రన్స్ పరీక్షలో ఆమె పాస్ అయ్యారు. కన్నడ యూనివర్శిటీ వివిధ విభాగాల కింద పీహెచ్డీ చేయడానికి అవకాశం కల్పిస్తోంది. వివిధ విభాగాల్లో పీహెచ్డీ చేసేందుకు 981 మంది ఎంట్రన్స్ పరీక్ష రాయగా... వీరిలో 259 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. తనకు కన్నడలో పీహెచ్డీ చేయాలనే కోరిక ఉండేదని గతంలోనే పవిత్ర చెప్పారు. ఇందులో భాగంగా బెల్గాం ఎక్స్ టెన్షన్ సెంటర్ లో పరిశోధన చేసేందుకు పవిత్ర పరీక్ష రాశారు.

మే 30న ఎంట్రన్స్ ఎగ్జామ్ రాశారు. మరోవైపు ఎంట్రన్స్ ఎగ్జామ్ లో పాస్ అయిన పవిత్రకు అభిమానులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.




# లలిత్ మోదీకి బ్రేకప్ చెప్పేసిన సుష్మిత సేన్..
## డబ్బు కోసం ఎంతకైనా దిగజారుతానా అంటూ ఫైర్



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 5: సుష్మితా సేన్.. ఈ బాలీవుడ్ బ్యూటీ సినిమాలంటే లవ్ ఎఫైర్స్‌తో ఎక్కువ పాపులర్ అయ్యింది. ఈ మాజీ విశ్వసుందరి ఎన్నో సినిమాల్లో హీరోయిన్ గా నటించి మెప్పించింది. అంతర్జాతీయ అందాల పోటీ మిస్ యూనివర్స్ 1994 విజేతగా కిరీటం ధరించింది. ఇప్పటివరకు ఈ అమ్మడు ఎంతో మందితో ప్రేమాయణం నడిపింది. ఎప్పుడూ బాలీవుడ్ వుడ్ లో ఈ అమ్మడి ప్రేమాయణం న్యూస్ గానే మారుతూ ఉంటుంది. ఇప్పటికే ఈ చిన్నది ఎంతో మందితో లవ్ ఎఫైర్స్ నడిపింది. తనమొన్నటి వరకు తనకన్నా చిన్నవాడైన రోహ్మన్ షాల్ తో రిలేషన్ లో ఉంది. ఈ ఇద్దరు కలిసి చట్టపట్టాలేసుకు తిరిగిన ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. అంతే కాదు అతడితో ఉన్న ఫోటోలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో పంచుకుంది ఈబ్యూటీ. అయితే ఉన్నట్టుండి అతడికి బ్రేకప్ చెప్పేసింది. కొద్ది రోజులు ఒంటరిగా గడిపిన సుష్మిత ఆతర్వాత ఐపీఎల్ మాజీ చైర్మన్ లలిత్ మోదీతో ప్రేమలో పడింది. ఆయనతో కలిసి ఉన్న ఫోటోలు నెట్టింట వైరల్ కావడంతో ఆమె లలిత్ మోదీలో రిలేషన్ లో ఉందని క్లారిటీ వచ్చింది.తాజాగా అతడికి కూడా బ్రేకప్ చెప్పేసింది సుష్మిత. డబ్బుకోసమే లలిత్ మోదీతో ప్రేమలో పడిందని సుష్మిత పై ట్రోల్స్ కూడా వచ్చాయి. ఇదిలా ఉంటే ఈ ఇద్దరు విడిపోయారని కొద్దిరోజులుగా వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా ఈవార్తలు పై క్లారిటీ ఇచ్చింది. లలిత్ మోదీకి బ్రేకప్ చెప్పినట్టు తెలిపింది సుష్మిత సేన్. ఇటీవల ఓ వెబ్ సిరీస్ ప్రమోషన్స్ లో పాల్గొన్న సుష్మిత బ్రేకప్ పై మాట్లాడింది. 'నా గురించి ఎవరు ఎలా మాట్లాడుకున్నా మంచిదే! డబ్బు కోసం ఎంతకైనా దిగజారుతానని నన్ను ట్రోల్ చేస్తున్నారు. ఆ మాటలను.. ఆ అవమానాలను నేను స్వీకరించినప్పుడే అవమానం అనిపిస్తుంది.. కానీ అలాంటివినేను అస్సలు పట్టించుకోను అంటూ చెప్పుకొచ్చింది. అలాగే ప్రతిఒక్కరికి వ్యక్తిగత జీవితం ఉంటుంది. నేనెప్పుడూ సింగిల్ గానే ఉంటాను అంటూ ఘాటుగా సమాధానమిచ్చింది సుష్మిత. ఇప్పటికే ఈ అమ్మడి లవ్ అఫైర్స్ లిస్ట్ లో చాలా మంది ఉన్నారు. దాదాపు 13 మందితో ప్రేమలో పడింది ఈ అందాల భామ. కానీ సుష్మితకు లవ్ అఫర్స్ అంతగా కలిసి రావడం లేదు.



## కిక్కిచ్చే గ్లామర్ షోతో తాప్సీ..

ఉంగరాల జుట్టను మెస్సీగా వదిలేసి.

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 5: తాప్సీ పన్ను అందరికీ సుపరిచితమే. ఆమె తెలుగులో ఝుమ్మందినాదం సినిమాతో తన కెరీర్ ని మొదలుపెట్టింది. అయితే, అందరి హీరోయిన్స్ లాగా కేవలం గ్లామర్ డాల్ గా ఉండటం తాప్సీకి నచ్చలేదు. అందుకే, అలాంటి రోల్స్ వస్తున్నా, వాటిని పక్కన పెట్టి, కేవలం నటిగా తనను తాను ప్రూవ్ చేసుకునేవి మాత్రమే ఎంచుకుంటూ ముందుకు దూసుకుపోతోంది. అలాంటి రోల్స్ టాలీవుడ్ లో తనకు రావడం లేదని, తన మకాం బాలీవుడ్ కి మార్చేసుకుంది.

# 'గేమ్ ఛేంజర్' క్లైమాక్స్..
## 500 మంది ఫైటర్లతో రామ్ చరణ్ భారీ ఫైట్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 5: దిగ్గజ దర్శకుడు శంకర్-రామ్ చరణ్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం గేమ్ ఛేంజర్. ఆర్ఆర్ఆర్ తర్వాత చరణ్ నటిస్తున్న సినిమా ఇదే కావడంతో దీనిపై భారీ అంచనాలున్నాయి. చెర్రీ సరసన బాలీవుడ్ నటి కియారా ఆద్వాణీ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉంది. శంకర్‌ఈ సినిమాను రెండేళ్ల నుంచి తెరకెక్కిస్తున్నాడు. ఈ ఏడాది 2023 చివరికల్లా సినిమా పూర్తవుతుందని చిత్ర యూనిట్ ఆశిస్తోంది. తాజాగా ఈ చిత్రం నుంచి ఆసక్తికర అప్‌డేట్ ఒకటి వచ్చింది. సినిమా క్లైమాక్స్ ఫైట్స్ చిత్రీకరణ ఈ మధ్యే పూర్తయింది. దాదాపు 500 మంది ఫైటర్లతో రామ్ చరణ్ పోరాట సన్నివేశాల్లో పాల్గొన్నాడు. ద

ఈ యాక్షన్ సీక్వెల్స్ తెలుగు సినిమాలో మునుపెన్నడూ చూడని స్థాయిలో ఉంటాయన్న చర్చ నడుస్తోంది. ఇక ఈ సినిమా తదుపరి షెడ్యూల్ వచ్చే వారం మొదలవనుంది. భారీ బడ్జెట్‌తో స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పలు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838